పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

### ప్రజలకు ఉపయోగపడేలా

# అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి

### రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 27. :**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం ఆయన వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ వి.ఎం. ఆర్.డి.ఎ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జి.వి. ఎం.సి ఉన్నతాధికా రులు, జోనల్ కమిషనర్లు తో జీ.వీ.ఎం.సీ.లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం లో బిల్డింగ్ అనుమతులు, రోడ్ల విస్తర ణ పనులు, జీ.వీ.ఎం.సీ ఆస్తుల రక్షణ, వెండింగ్ జోన్స్, హాకర్స్ జోన్స్, ఆక్రమణలు, పార్కింగ్, ప్రకటనల ఫీజులు, లేఅవుట్ల అనుమతులు, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అనధికార నిర్మాణాలు, జీ.వీ.ఎం.సీ సిటీ రోడ్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జీ.వీ.ఎం.సీ లో పి.పి.పి. పద్ధతిలో చేపడుతున్న ప్రాజెక్టులలో ఫ్లోటింగు సోలార్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, బస్సు షెల్టర్స్, ఫ్యూయల్ స్టేషన్స్, ల్యాండ్ మానిటైజే షన్, ముడసర్లలోవ అమ్యూజ్మెంట్ పార్కు, ఆటోమేషన్ ఆఫ్ వాటర్ సప్లై, 9 ప్రాంతాలలో స్కై వాల్క్స్, స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు, ఎలక్ట్రికల్ వాహనాల చార్జింగ్ స్టేషన్లు తదితర ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలను జీ.వీ.ఎం.సీ కమిషనర్ నుండి అడిగి తెలుసుకున్నారు. సెంటర్ మీడియన్ లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డులను తొలగించాలని సెంటర్ మీడియన్ లో గ్రీనరీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధి కారులను ఆదేశించారు. బిల్డింగ్ ప్లాన్స్ జోన్లు వారీగా అనుమతి మంజూరు ఎందుకు జాప్యం అవుతుందని వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దీనిపై త్వరలో పూర్తిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూలంకుశం గా అతి త్వరలో సమీక్ష నిర్వహిస్తానని జి.వి.ఎం సి కమీషనర్ కు మంత్రి తెలిపారు. అనంతరం విశాఖ పార్లమెం టు సభ్యులు ఎం.భరత్, శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, బండారు సత్యనారా యణ, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జీ.వీ.ఎం.సీ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, ఓపెన్ డ్రైన్సు, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24%ఒ%7 తాగునీటి సరఫరా, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. గత ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులు వినియోగంలో మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంలో పూర్తిగా విఫల మైందని, కేంద్రప్రభుత్వ నిధులు 2790 కోట్ల రూపాయలు రాష్ట్రానికి విడుదల కాలేదన్నారు. తద్వారా రాష్ట్రంలో అన్ని పురపాలక శాఖలో పూర్తిగా అభివృద్ధి పనులు కుంటు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, వచ్చే నాలుగు నెలలలో అన్ని పురపాలక పట్టణాభివృద్ధి శాఖల లో పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థిక స్థితిని మెరుగుపరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి. రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు వినయ్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, డి.సి.ఆర్ శ్రీనివాసరావు, పి.డి. యుసిడి ఎం.వి.డి. ఫణి రామ్, పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

### అచ్యుతాపురం భాదితులకు ఒక న్యాయం..

# కైలాసపట్నం భాదితులకు మరొక న్యాయమా..!

### గిరిజన విద్యార్థుల ప్రాణాలంటే... ప్రభుత్వానికి అంత చులకనా..?

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న డౌనూరు ఎంపీటీసీ, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు అప్పారావు సూరిబాబులు..!



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 27:**

ప్రమాదశాత్తు చోటు చేసుకున్న అచ్యుతాపురం, కైలాసపట్నం సంఘటన లు ఒకటే అయినా అచ్చుతాపురం భాదితులకు ఒక విధంగా. కైలాసపట్నం భాదితులకు మరో విధంగా నష్టపరిహారం అదిస్తున్న ప్రస్తుత ప్రభుత్వ వైఖరి చూస్తుంటే గిరిజన విద్యార్థుల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటో స్పష్టం అవుతుందని డౌనూరు సెగ్మెంట్ ఎంపీటీసీ బీడీజన అప్పారావు, వైకాపా పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబులు అన్నారు. అచ్యుతాపురం, కైలాసపట్నం ఘటనల విషయం లో ప్రభుత్వ వ్యవహార శైలి పై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అచ్చుతాపురం పార్మా కంపెనీ ఘటనలో మృత్యువాత పడిన కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికీ 50లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికీ 25 లక్షలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించటం శుభ పరిణామమేనని అదే క్రమంలో కోటవురట్ల మండలం కైలాసపట్నం ( పరిశుద్ధాత్మ అగ్ని ఆరాధన మత సంస్థ) ప్రవేట్ మిషనరీ వసతి గృహంలో విష ఆహారం తిని అనేక మంది విద్యార్థులు అస్వస్థత కు గురై ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతి చెందితే, వారికీ 10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించిటం చూస్తుంటే గిరిజన విద్యార్థుల ప్రాణాలపై ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటనేది అర్థం అవుతుందన్నారు. రెండు దుర్ఘటనల్లో భాదితులు ప్రాణాలు కోల్పోగా నష్ట పరిహారం చెల్లింపులు విషయం లో ప్రభుత్వం గిరిజనులు, గిరిజనేతరులు అనే తారతమ్యం చూపించటం బాధాకరమైన విషయం అని వారు అన్నారు. ఈ రెండు సంఘటనలు దురదుష్టవశాత్తు చోటు చేసుకున్న సంఘటనలే అయినప్పటికీ ముక్కుపచ్చలారని గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం పాశ్యాత్య ధోరణి ప్రదర్శించట దురదుష్టకరమని అన్నారు. అచ్చుతాపురం పార్మా కంపెనీ లో ఘటన లో మృతులకు కోటి రూపాయలు నష్టపరిహారం అందించినట్టు గానే కై లాసపట్నం ఘటన లో మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు కూడా కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

### కుమడ నుండి బూసిపుట్టు వరకు

# అస్తవ్యస్తంగా తయారవుతున్న రోడ్డు

**రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడమే ఇందుకు నిదర్శనం. దిగు కుమడ, ముఖిపుట్టు, పూల బంధ తుడుమురాయి సంత వీధి గ్రామాల సమీపంలో బీటలు వారి గోతులు ఏర్పడిన రోడ్డు. అధికారులు పర్యవేక్షించాలంటున్నా ప్రాంత ప్రజలు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 27**

గిరిజన మారుమూల ప్రాంతంలో రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో రహదారి నిర్మణం చేపట్టి ఏడాది పూర్తి కాకుండానే రోడ్లు బీటలువారి గోతులు ఏర్పడుతున్నాయి. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల కుమడ నుంచి బూస పుట్టు పంచాయితీ కేంద్రం వరకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంగా కోట్లాది రూపాయిలు నిధులతో గత ఏడాది జూలై నెలలో సుమారు 12 కిలోమీటర్ల మేర సదరు గుత్తేదారులు తారు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే పలు విమర్శలు గుప్పిస్తున్నాయి. రహదారి నిర్మాణం చేపట్టి ఏడాది పూర్తి కాకుండానే దిగువ కుమడ, ముక్కిపుట్, పూలబంధ, తుడుమురాయి, సంతవీది, బూరుగుపుట్టు తదితర గ్రామాల సమీపాలలో రోడ్డు పూర్తిగా బీటలువారి గోతులు ఏర్పడింది. అయితే ప్రస్తుతం బూసిపుట్టు నుంచి పిట్టలబొర్ర వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణా పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణానికి కావాల్సిన గ్రావెల్, కంకర రాళ్లు, క్రషర్ వంటివి టిప్పర్ లారీలతో ఈ రహదారి మీదుగా తరలించి బూసిపుట్టు సమీపంలో నిల్వ ఉంచుతున్నారు. దీంతో నిత్యం టిప్పర్ లారీలు భారీ లోడుతో రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి మరింత అస్తవ్యస్తంగా తయారయింది. కోట్లాది రూపాయిలు ఖర్చు చేసి నిర్మించిన తారు రోడ్డు ఏడాది కాకుండానే శిథీలం కావడంతో రాకపోకలు సాగించేందుకు ఆ రహదారిలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కయ్యారా? కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..? లేదా అధికారుల పర్యవేక్షణ లోపమా..? అని గిరిజనులు బాహ్యటంగానే ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తారు రోడ్డు నిర్మించిన తరువాత ఐదేళ్ల వరకు;ఎటువంటి మరమ్మతులకు గురైనా కాంట్రాక్టర్ సొంత నిధులతో బాగు చేయించాలన్న నిబంధన వుందని, అందువల్ల పూర్తిగా ఛిద్రమైన రోడ్డును పునర్నిర్మించాలని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సదరు గుత్తేదారుని ద్వారా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని వాహన చోదకులు, ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

# ఫుట్ పాత్ పై అనుమతిలేని దుకాణాలు

### ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి, రోడ్డు ప్రమాదాలనీ స్థానికులు ఆగ్రహం



**అరకులోయ పెన్ పవర్ 27**

అరకులోయ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఫుట్ పాత్ పై పెద్దలబుడు పంచాయతీ ఈవో అనుమతితో దుకాణాలు ఏర్పాటు చేశామని దుకాణం సముదాయ యజమానులు తెలుపుతున్నారు, రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పాదాచారుల రాక పోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు వ్యాపార కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. మండల తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా పాదచారులు నడిచే ఫుట్ పాత్లను ఒరిస్సా వాసులు ఆక్రమణ చేసి దర్జాగా రగ్గులు,స్వెటర్లు విక్రయాలు చేసుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి , పంచాయతీ సిబ్బంది నామమాత్రంగా హుటాహుటిన తొలగించి, వారితో రహస్య ఒప్పందాలు చేసుకుని ఫుట్పాత్ పై వ్యాపారాలకు అనుమతికు అనుమతులు ఇచ్చారు దీనిపై స్థానికులు మండిపడుతున్నారు. అడ్డుకోవాల్సిన పంచాయితీ, రెవిన్యూ అధికారులే పట్టించుకోకపోతే మరి ఎవరు పట్టించుకుంటారని స్థానికులు మండిపడుతున్నారు. పంచాయతీ అధికారుల అండదండలతో ఫుట్ పాత్ ల మీద వ్యాపారాలు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజాసౌకర్యార్థం కోసం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్ పాత్ లు వ్యాపార కేంద్రాలుగా మారడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మండల తహశీల్దార్ కార్యాలయనికి వివిధ పనులు నిమిత్త నిత్యం పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తుండడంతో పాదచారులు రోడ్డు మీద నడుస్తుండడంతో పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానిక గిరిజనులు , వివిధ ప్రజాసంఘాలు మండల తాసిల్దార్, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, కు ఎంపీడీవో కు పలు మార్లు ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకోని, మాకెందుకు అన్నట్లు కన్నెత్తి పరిస్తితి కనిపిస్తుంది. ఒరిస్సా ప్రాంత వాసులు రగ్గులు, స్వెటర్లు అధిక ధరలకు అమ్ముతూ దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నారు. మాకు పంచాయితీ కార్యదర్శి , సర్పంచ్, వార్డు మెంబర్, అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఏమీ చేసుకుంటారు అన్ని పొంతన లేని సమాధానాలు చెపుతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి వారికి ముందు కేటాయించి స్థలంలో విక్రయాలు జరిగేటట్లు చర్యలు తీసుకొని. మండల కార్యాలయంలో ఎదురుగా ఉన్నవాటిని తీయించాలని పాదచారులు తెలుపుతున్నారు.

# ఇద్దరుపేర్లు ఒకటే వల్లే కన్ఫ్యూజన్...!

### ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికల్లో ఎటువంటి అవకతవకలు జరగలేదు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు27:**

ఎస్ఎంసి చైర్మన్ పదవికై పోటీపడ్డ ముగ్గురు వ్యక్తులలో ఇద్దరు వ్యక్తుల పేర్లు ఒకటే కావడంతోనే కమిటీ సభ్యులు కన్ఫ్యూజన్ కు గురయ్యారు తప్పా, బాలారం జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి ఎన్నికల్లో ఎటువంటి అవకతవకలు జరగలేదని అధికారులు నిర్ధారించినట్టు తెలుస్తోంది. ఈనెల 17వ తేదీన బాలారంలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికల్లో చైర్మన్ గిరీకై పోటీపడ్డ ముగ్గురు వ్యక్తులలో ఇద్దరు వ్యక్తుల పేర్లు ఇంధన వరహాలు బాబు కావడంతో, కమిటీ సభ్యులు కన్ఫ్యూజన్ కు గురవడంతో, రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నిక నిర్వహించడం జరిగిందని హెచ్ఎం అప్పన కన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన ఇంధనకొండబాబు కుమారుడు ఇంధన వరాల బాబు ఆ రోజే కమిటీ సభ్యులందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం కూడా చేయడం జరిగిందని వివరించారు. కాగా ఈ ఎన్నికలో అవకతవకలు జరిగాయంటూ ప్రచారం సాగడంతో డీఈవో ఆదేశాల మేరకు మంగళవారం డీఈఓ కార్యాలయం నుండి సీఎంఓ కే జ్ఞానప్రకాష్, ఏపీవో శివపాత్రుడు, అలాగే కొయ్యూరు ఎంఈఓ రాంబాబు పాఠశాలకు వెళ్లి హెచ్ఎం కన్నారావు సమక్షంలో విచారణ నిర్వహించారు.

# మ్యుటేషన్లు వేగవంతం చేయండి

## ప్రజా ఫిర్యాదులు నాణ్యవంతంగా పరిష్కరించండి

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ -జేసి డా. అభిషేక్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని పెండింగ్ లో ఉన్న ఆర్ఓఆర్,ఎల్.టి. ఆర్,ఎల్ఎ,ఆర్అండ్ఆర్ కేసుల పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జే అభిషేక్ తహసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు,తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జేసి మాట్లాడుతూ,ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం)కు అందిన ఫిర్యాదులు సకాలంలో నాణ్యవంతంగా పరిష్కరించి ఫిర్యాదుదారుకు తెలియజేయాలని,తిరష్కరిస్తే కారణాలు తెలియజేయాలని ఆదేశించారు.ముఖ్యంగా ఎస్ఎల్ఎ గడువులోగా పరిష్కరించాలని,ఎట్టి పరిస్థితులలో బిహైండ్ ఎస్ఎల్ఎ లేకుండా చూడాలని స్పష్టం చేసారు.భూ సేకరణకు సంబంధించి అవార్డుల ప్రదానానికి చర్యలు తీసుకోవాలని,సివిల్ డిపాజిట్స్ పరిష్కారం చేయాలని సూచించారు.వెబ్ ల్యాండ్ లో తప్పులు సవరించాలన్నారు. ప్రతి మంగళవారం సమీక్ష ఉంటుందని,ముందుగానే పూర్తి వివరాలు సమర్పించడంతో పాటు సమీక్షలలో వివరాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఆలస్యపు జనన మరణ ధృవపత్రాల జారీపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కేస్ట్,ఇన్కం సర్టిఫికెట్ల జారీని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఉద్యాన మొక్కలు పంపిణీ, మొక్కలు నాతడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద పనులు కేటాయించాలని, వంద రోజుల పని దినాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేసే దిశగా అన్ని ప్యాక్స్ ను కంప్యూటరీకరణ గావించాలని ఆదేశించారు.డిసిసిబి, కో-అపరేటివ్ సొసైటీలతో సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి. పద్మావతి,రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం,మండలాల నుండి తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సిడీపై రాజ్మా విత్తనాల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎస్సై అప్పలసూరి ఎంపీటీసీలు సర్పంచులు ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో 90% సబ్సిడీపై పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. రాజ్మా విత్తనాలను దళారులకు విక్రయించకుండా రైతులు పంట వేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ రాజ్మా విత్తనాలను అన్ని పంచాయతీలలో రైతు సేవా కేంద్రాల వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు దీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేవుడు ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి,రాజులమ్మ,రాజేశ్వరి, టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, ఎన్డీఏ కూటమి నాయకులు బలరాం,మహేష్,జోగిరాజు పిఎసిఎస్ సీఈఓ వి. చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# తాండవ రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలి...

### సిపిఎం మండల కార్యదర్శి అడిగర్ల రాజు.......




**నాతవరం పెన్ పవర్ (ఆగష్టు 27)**

నాతవరం నుండి తాండవ రోడ్డు 7 కిలో మీటర్లు ను సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అడిగర్ల రాజు మంగళవారం పరిశిలించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మూడేళ్లు పైగా రోడ్డు శిథిలమైన అధికార్లు పట్టించుకోలేదని,రోడ్డు చెరువును తలపించే గోతులతో నిండు ఉన్నదని ఆయన అన్నారు.ముమ్మరంగా కురుస్తున్న వర్షాలకు గోతులన్నీ నీటితో నిండిపోయినవని, రహదారి కనిపించక ప్రయాణికులు జారిపడుతున్నారని అన్నారు. గొలుగొండ, కొయ్యూరు, నాతవరం మండలాలకు ప్రధాన రహదారి అయిన తాండవ రోడ్డున ప్రయాణించే అనేక గ్రామాలు ప్రజలు ఈ రోడ్డు ప్రయాణంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని తెలియజేశారు. తీవ్రమైనంటి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నా ఈ సీజన్లో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రావటానికి వీలుగాని పరిస్థితి దాపరించిందని ఆయన అన్నారు.కావున ప్రభుత్వ అధికారులు తక్షణమే రోడ్డు నిర్మాణానికి తదు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి...

### ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీ బిజెపి....

### నర్సీపట్నం నియోజవర్గ బిజెపి కన్వీనర్ తమరాన ఎర్రం నాయుడు......





**నాతవరం పెన్ పవర్ (ఆగష్టు 27):**

ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని నర్సీపట్నం నియోజవర్గ బిజెపి కన్వీనర్ తమరాన ఎర్రం నాయుడు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో ఆయన మండల బిజెపి నాయకులు తో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమరాన ఎర్రం నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వ నమోదు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నారు. సెప్టెంబరు రెండవ తేదీ నుండి సుమారు 40 రోజులు పాటు భారత దేశంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని,పెద్ద ఎత్తున ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని,తద్వారా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరింత బలపరచవలసిందిగా ఆయన కోరారు.బిజెపి సభ్యత నమోదు కార్యక్రమానికి గాను ప్రతి మండలానికి ముగ్గురు ఇన్చార్జిని నియమించడం జరిగిందని,నాతవరం మండలానికి సంబంధించి ప్రముఖ్ గా వానపల్లి భవాని ఋషి,సహ ప్రముఖ్ పేరూరి రాయుడు ను నియమించడం జరిగిందని అన్నారు.ప్రతి మండలంలో సుమారు 4000 నుండి 6000 మంది వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు చుక్కల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి వానపల్లి భవాని ఋషి,బిజెపి మండల కార్యదర్శి పేరూరి రాయుడు,బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కరక చంద్రశేఖర్,భాష తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ సర్వేజన ఆస్పత్రిలో కిటకిటలాడుతున్న రోగుల సంఖ్య










**పాడేరు,పెన్ పవర్,ఆగస్ట్ 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వేజన ఆస్పత్రి రోగులతో కిటకిటలాడుతుంది. ఇప్పటివరకు వర్షాలతో వాతావరణంలో మార్పుల వలన నీరు వాతావరణం కలుషితమై పాడేరు అరుకు నియోజకవర్గలలో ప్రజలు అనేకమంది ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులతో గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాడేరు ప్రధాన ఆసుపత్రి అయిన సర్వేజనా ఆసుపత్రికి రోగులు అధిక శాతం మంది వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. దీంతో ఆసుపత్రి వద్ద రోగుల తాకిడి

# శ్రీ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 27**

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ఆర్థిక సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన జేసీ కె. మయూర్ అశోక్



**విశాఖ సిటి,పెన్ పవర్, ఆగస్టు 27 :**

విశాఖపట్టణంలోని నోవోటెల్ వేదికగా ఆగస్టు 29వ తేదీన జరగనున్న ఆర్థిక సదస్సు (సర్క్యు లర్ ఎకానమీ - పాలసీ టు ఇంప్లిమెంటే షన్)కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, అందరూ సమన్వ యంతో వ్యవహరించి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులతో స్థానిక నోవోటెల్ అవెన్యూ హాలులో అధికా రులతో సమీక్షించారు. ఇప్పటి వరకు ఎవరెవ రూ ఏయే పనులు చేపట్టారో అడిగి తెలుసుకు న్నారు. అనంతరం వివిధ అంశాలపై అధికారుల కు దిశానిర్దేశం చేశా రు.విశాఖ వేదికగా జరిగే ఆర్థిక సదస్సు చాలా ప్రత్యేకమైనదని, దేశం నలుమూలల నుంచి వివిధ రంగ నిపుణులు భాగస్వామ్యం అవుతున్నారని, అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ పక్కా ఏర్పాట్లు చేయాల ని సూచించారు. అతిథులకు ఎలాంటి ఇబ్బం దుల రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పా రు. 28 వ తేదీ సాయంత్రానికి అతిథులం తా వాయు మార్గం ద్వారా విచ్చేస్తారని, దీనికి సంబంధించి ఎయిర్ పోర్టు వద్ద హెల్ప్ డెస్కు, రిసెప్షన్ డెస్కు ఏర్పాటు చేయాలని సూచిం చారు. వారికి కేటాయించిన హోటళ్లకు లైజన్ అధికారుల సాయంతో తీసుకెళ్లాలని, కార్యక్ర మం ముగిసేంత వరకు లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలు, వసతి, ఆహారం ఇతర ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. మెడికల్ క్యాంపు పెట్టాలని, వైద్యాధికారులను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి ఏమైనా సందేహాలు, సమాచారం ఉంటే కలెక్టరేట్ నుంచి పని చేసే కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి. హుస్సేన్ సాహెబ్, కలెక్టరేట్ ఏవో కె.వి. ఈశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా నిఘా కమిటి సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జనార్ధన రావు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 27**

జిల్లా నిఘా కమిటి సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక స0క్షేమ అధికారి జి. జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరు ఎఎస్ దినేష్ కుమార్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించిన నేపథ్యంలో స్కావెంజర్ల పునరావాస చట్టం,2013 (సపాయి కర్మాచారి) అమలులో భాగంగా జిల్లా నిఘా కమిటి ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా నిఘా కమిటీలో ఒక మహిళా సభ్యురాలితో పాటు నలుగురు సభ్యులను నియామకము చేయడం జరుగుతుందని తెలిపారు.మాన్యువల్ స్కావెంజర్స్ లేదా పారిశుధ్య కార్మికుల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలలోని కార్యకర్తలు లేదా జిల్లాలో నివసించే స్కావెంజర్స్ (సపాయి కర్మాచారి) కమ్యూనిటీ కోసం ప్రాతినిధ్యం వహిస్తున్న వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. ఈ నలుగురులో ఒక్క మహిళ సభ్యులు ఉండాలన్నారు.జిల్లా నిఘా కమిటి నందు సభ్యులుగా దరఖాస్తు చేసుకొను వారు అల్లూరి సీతారామ రాజు జిల్లా వాసులు అయివుండవలెనని సంబందిత ఆధారాలు (ఫోటోలు/పత్రములతో సహా) తో వారి పూర్తి బయోడేటా జతపరచి జిల్లా షెడ్యూల్డ్ కుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి వారు కార్యాలయము, జూనియర్ కాలేజీ గ్రౌండ్, పాడేరు వారికి సెప్టెంబర్ రెండవ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని,పూర్తి వివరాలకు 70364 08143 నంబర్లో సంప్రదించాలని కోరారు.

## సర్పంచ్,ఎన్డిఎ కూటమి నాయకుల సారథ్యంలో రాజ్మా విత్తనాల పంపిణీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ సచివాలయ నందు సర్పంచ్ కె రామకృష్ణ,ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న 90% రాయితీలతో రాజ్మా చిక్కుళ్ళ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ గత మాదిరిగా వ్యవసాయానికి ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, కాబట్టి ప్రజలు గంజాయి ఇతర వ్యతిరేక పంటలపై మొగ్గు చూపకుండా వాటికి ప్రత్యామ్నాయ పంటలుగా లాభసాటిగా ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. రాజ్మా చిక్కుల విత్తనాలను చల్లుకుని ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే వేసిన విత్తనాలకు ఇన్సూరెన్స్ కట్టుకున్నట్లయితే పంట నష్టం జరిగిన ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ అనుబంధ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు,పవర్ టిల్లర్లు,యంత్ర పరికరాలు ఇవ్వటం జరుగుతుంది కాబట్టే ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం వ్యవసాయానికి ఎంతగానో ప్రోత్సాహం అందిస్తుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సాగిన బాలరాజు. వార్డు మెంబర్లు తగ్గి కృష్ణారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, సచివాలయం కార్యదర్శి కళ్యాణ్ కృష్ణ,ప్రజలు పాల్గొన్నరు.

## ఆదివాసీల గ్రామాల్లో అభివృద్ధికై "పిఎం జన్ మన్" గ్రామ సభలు

### చినకాట్రాగెడ్డలో గ్రామ సభలో అధికారులు





**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 27**

దశాబ్దాలగా ఆదివాసీ శివారు గ్రామాలతో సైతం కనీస సౌకర్యాల్లేని పరిస్థితి ఇకపై కనిపించరాదనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే పి. ఎం జన్ మన్ గ్రామ సభల్లో నేరుగా వారితోనే సమావేశమై 11రకాల అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు చేస్తున్నట్టు బట్టపణుకుల సర్పంచ్ బాలకృష్ణ, కార్యదర్శి పైడిరాజు లు అన్నారు. కొయ్యూరు మండలం బట్టపణుకుల పంచాయతీ లో అతి మారుమూల నున్న చిన కాట్రాగెడ్డ లో సర్పంచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పిఎం జన్ మన్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో కల్పించవల్సిన సౌకర్యాల పై అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ప్రధానంగా రహదారి, ఇంటింటికి కుళాయి, పక్క ఇళ్ళు, విద్యుత్, ఆరోగ్యం, మెరుగైన జీవనోపాధి, తదితర వాటిని కల్పించాలని సభ లో ఇక్కడ ఆదివాసీ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇవన్నీ తప్పనిసరిగా ఉండాలంటే గెడ్డ దాటి రావాల్సిన తమ గ్రామానికి కాజ్ వై తో కూడిన రోడ్డు నిర్మించి ప్రభుత్వం కల్పించదల్సిన 11సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ గ్రామ సభలో సచివాలయం సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, విద్యా, వైద్య ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### కృష్ణాష్టమి సందర్భంగా..

## గోపూజ నిర్వహించిన ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 27**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో మంగళవారం కృష్ణాష్టమి సందర్భంగా ఉదయం 8 గంటలకు కృష్ణాపురం గోశాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు కృష్ణుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానికులు ఆలయ సిబ్బంది విశ్వహిందూ పరిషత్ సభ్యులు పూడి పెద్ది శర్మ తదితరులు హాజరై భక్తిశ్రద్ధలతో గోమాతను పూజించారు వీరికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## సాగులు,మల్లికార్జున గ్రామాలలో పీఎం జాన్ మాన్ కార్యక్రమంపై అవగాహన సదస్సు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 27**

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పిఎం జాన్ మాన్ కార్యక్రమంలో భాగంగా పీవీటిజి గ్రామాలలో అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళ వారం అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవర పల్లి పంచాయితీ సాగులు గ్రామంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గృహాలు లేని వారికి గృహాల కొరకు నమోదు, ఆధార్ కార్డులు, రైస్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు,జన్ దన్ అకౌంట్లు ఎంతమందికి ఉన్నాయి అని తెలుసుకొని లేనివారికి కొత్తగా ఆయా డిపార్ట్మెంట్ వాళ్ళు బాధ్యతగా తీసుకొని వాటిని నమోదు చేయించాల్సి ఉంటుంది అని ఎంపీడీవో తెలిపారు. అలాగే గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వివిధ పరీక్షలు నిర్వహించటం జరిగింది. సికిల్ సెల్ ఎనీమియా టెస్టులు నిర్వహించటం జరిగింది. గ్రామంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సరైన సదుపాయాలు లేని పక్షంలో ప్రభుత్వానికి నివేదిక పంపించటం జరుగుతుందని వివరించారు. పీఎం జాన్ మాన్ కార్యక్రమంలో అన్ని రకాల పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి డి వో సెక్రటరీలు బాలకృష్ణ, రాజ్యలక్ష్మి,పంచాయితీ సెక్రటరీ సీదరి వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్మా విత్తనాలతో గిరి రైతులకు ఆర్థిక లబ్ధి!



### జనసేన నేత గొర్లె వీర వెంకట్!

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 27**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరి రైతులకు ఉమ్మడి కూటమి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం సబ్సిడీ కలిగిన రాజ్మా విత్తనాల పంపిణీ వలన గిరి రైతులకు ఆర్థిక ఆసరా ఏర్పడుతుందని జనసేన నేత గొర్లె వీర వెంకట్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరి రైతులకు ప్రత్యేకంగా అందిస్తున్న ఈ రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుంటే వారికి హార్దిక ఆసరా కలుగుతుందని రైతుల సంక్షేమం దృశ్య ప్రభుత్వం అతి తక్కువ ధరకు విత్తనాలను అందించడం గిరి రైతులు వాటిని సకాలంలో తమ పంట పొలాలలో విత్తుకొని సద్వినియోగపరచు కోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం రాజ్మా విత్తుకునే కాలం కాబట్టి రైతులు వ్యాపారుల మాటలు విని విత్తనాలు దుర్వినియోగం చేసుకోకుండా తమ ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేసుకోవాలని ఆయన కోరారు. గిరి రైతుల కోసం ప్రభుత్వం 90% సబ్సిడీతో విత్తనాలను అందిస్తుందని వీటిని ప్రతి గిరిజన రైతు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని అంతేతప్ప పట్టాలు ఉన్నాయి కదా అని విత్తనాలు తీసుకొని వాటిని బ్లాక్ మార్కెట్లో అమ్మడానికి ప్రయత్నాలు చేయవద్దని ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుతం ప్రతి సంవత్సరం ఏజెన్సీలో రాజ్మా పంట వలన గిరిజన రైతులు తమ ఇంట సిరులు కురిపించే పంటగా భావించే వారిని అయితే విత్తన కొరత వలన ఏజెన్సీలో రాజ్మా పంట నానాటికి తగ్గుతుందని దీనిని మరింత ఎక్కువ విస్తీర్ణంలో పెంచే విధంగా వ్యవసాయ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉందని విత్తనాలు తీసుకునే రైతులందరూ ఖచ్చితంగా తమ పంట పొలాలలో విత్తుకొనే విధంగా వ్యవసాయ అధికారులు నిఘా పెట్టి రైతులను అప్రమత్తం చేయాలని జనసేన నేత గొర్లె వీర వెంకట్ కోరారు.

**ఆ శ్రీ గంధం ముక్కల విలువ రూ. 3,82,500లు.**

## మాటు వేసి పట్టుకున్న అధికారులు





**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు27:**

ముందస్తు సమాచారం ప్రకారం అధికారులు మాటు వేసి మరీ శ్రీ గంధపు ముక్కల దొంగలను పట్టుకున్న సంఘటన ఇది. కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం అందిన ముందస్తు సమాచారం మేరకు కొయ్యూరు పోలీస్ అధికారులు, అటవీశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కలిసి మండలంలోని దొడ్డవరం జంక్షన్ వద్ద మాటు వేసి , ఆ సమయంలో అటుగా చీడిపాలెం వైపు వస్తున్న ఒక కారును తనిఖీ చేయగా, ఆ కారులో ఐదుగురు వ్యక్తులతో పాటు, ఆ కారు డిక్కీలో శ్రీ గంధపు ముక్కలు ఉండటాన్ని గుర్తించారు. వెంటనే కారుతో పాటు ఆ ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించగా, అందులో ముగ్గురు వ్యక్తులు పాడేరు మండలం వంతాడపల్లి, మోదపుట్టు గ్రామానికి చెందినవారుగా, అలాగే మరో ఇద్దరు వ్యక్తులు హైదరాబాదుకు చెందిన వారిగా గుర్తించారు. ఆ యొక్క శ్రీ గంధం ముక్కలను ఆ మోదపుట్టు గ్రామానికి చెందిన చదల అప్పలకొండ అనే వ్యక్తి పాడేరు పరిసర ప్రాంతాలలో గల ఫారెస్ట్ లో శ్రీగంధం చెట్లు నరికి, వంతాడపల్లి గ్రామానికి చెందిన వణుకుఅశోక్, కొత్తూరు ఆనంద్ అనే వారి సహాయంతో హైదరాబాదుకు చెందిన టోనీ, సుధీర్ అనే వ్యక్తులకు విక్రయిస్తుంటారని విచారణలో తేలింది. ఈ శ్రీగంధం ముక్కలను తూనిక వేయగా 153 కిలోలు ఉన్నాయని, వాటి విలువ రూ. 3,82,500లు ఉంటుందని గుర్తించారు. కాగా ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సూర్యనారాయణ, రేంజర్ శివరంజని, ఎఫ్బిఓ రమణ, రాజేంద్రపాలెం డిఎ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో 1/70 చట్టానికి తూట్లు

### మండల కేంద్రంలో జిసిసి గోదాము ఎదురుగా అక్రమ కట్టడం నిర్మిస్తున్న గిరిజనేతరుడు

### తక్షణమే అక్రమ నిర్మాణం నిల్పదల చేయాలని పీసా కమిటీ మండల బాడీ సెక్రెటరీ డిమాండ్

### అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేస్తామన్న డిప్యూటీ తహసిల్దార్





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 27**

ముంచంగిపుట్టు మండల ఎంపిడివో క్వార్టర్స్ పరిధిలో గల ప్రభుత్వ స్థలంలో గిరిజనేతరుడు దుప్పటి నూకరాజు 1/70 చట్టానికి విరుద్ధంగా గృహ నిర్మాణం చేపడుతున్నారని, తక్షణమే అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని పీసా మండల బాడీ సెక్రెటరీ కొర్రా శ్యాం సుందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ అప్పలస్వామి, ఆర్ఐ వి.రవిలకు ఆయన పిర్యాదు చేశారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం, పీసా చట్టం అమలులో ఉన్నప్పటికీ గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నా ఎందుకు పట్టించకోవడం లేదని ఆయన రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు చేపడుతున్నప్పటికి పంచాయతీ, రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన మండిపడ్డారు. గిరిజన చట్టాలను అతిక్రమించి నిర్మాణం చేపడుతూ, చట్టానికి తూట్లు పొడుస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని, గిరిజన హక్కులు, చట్టాలు అమలు చేయావలసిన ప్రభుత్వ అధికారులే గిరిజనేతరులకు కొమ్ముకాస్తే చట్టాని రక్షించేది ఎవరని ఆయన అన్నారు. పలుమార్లు నిర్మాణాన్ని నిలుపుదల చేసి తన ప్రమేయం లేకుండా గిరిజనేతరుడికి మరల ఎలా అనుమతులిచ్చారని ఆయన డిటి కు నిలదీశారు. తక్షణమే సదరు నిర్మాణాన్ని నిలుపుదల చేసి గిరిజనేతరుడిపై ఎల్టీఆర్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ అప్పలస్వామి ను వివరణ కోరగా గిరిజనేతరుడు నిర్మిస్తున్న కట్టడాన్ని నిలుపుదల చేస్తున్నట్లు డిటి వివరణ ఇచ్చారు.

## చిన్న జడుమూరులో ప్రత్యేక వైద్య శిబిరం -వైద్యాధికారి పి కోమలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 27**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి మండలం, పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.కోమలి కోరారు. పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న జడమూరు గ్రామంలో జ్వరాల బారిన పడి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందిన సమాచారం మేరకు ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోమలి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడిన మార్పుల వలన సీజనల్ వ్యాధులు ఉధృతం అవుతున్నాయని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే సకాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించాలని ఆమె కోరారు.ప్రధానంగా గ్రామస్తులు కాచి వడబోసిన మంచి నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. కాగా ప్రత్యేక వైద్య శిబిరంలో 50 మంది రోగులు పరీక్షలు నిర్వహించుకోగా అందులో 15 మంది జ్వరం బాధితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని సీజనల్ గా వచ్చే జ్వరాలే అని తేలడంతో వారందరికీ మందులు ఇచ్చి చికిత్స చేయించడం జరిగిందని అలాగే ఇతర రోగులకు ప్రాథమిక చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ కోమలి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, బాలరాజు ఎం పి హెచ్ ఓ, అనిసా ఎమ్ ఎల్ హెచ్ పి మాధవి,బంగారమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

